క్లుప్తంగా

మిర్యాలగూడ వాసికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టా అందుకుంటున్న మధు

మిర్యాలగూడ టౌన్ : అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ(న్యూయార్క్) వారు మీడియా కమ్యూనికేషన్ రంగాల్లో కృషిచేసిన సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన వాకిటి మధుకు డాక్టరేట్ దక్కింది. హైదరాబాద్‌లోని తాజ్ డక్కన్ హోటల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా మధు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్‌తో పాటు యూనివర్సిటీ ప్రతినిధులు హాజరయ్యారు.

లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక


అవార్డుకు ఎంపికైన ధ్రువీకరణపత్రం అందుకుంటున్న చంద్రమౌళి

దేవరకొండ: దేవరకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అంకం చంద్రమౌళి బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందించే లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికైనట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అవార్డు సెలక్షన్ ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందించారు.వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ఈ అవార్డు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 10న మహారాష్ట్రలో ఈ అవార్డును తనకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

మానవ హక్కుల సంఘం అధ్యక్షుడిగా అనిల్‌యాదవ్


అనిల్‌యాదవ్

కొండమల్లేపల్లి : జాతీయ మానవ హక్కుల సంఘం కొండమల్లేపల్లి మండల నూతన అధ్యక్షుడిగా మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన బచ్చనమోని అనిల్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి.రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్‌గౌస్‌పాషా, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ ఇద్దయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు గేదెలు అపహరణ

డిండి: మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన తోటపల్లి సత్తయ్యకు చెందిన రెండు గేదెలను శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. సత్తయ తన పొలంలో వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత అక్కడే తన గేదెలను కట్టేసి ఉంచాడు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లగా గేదెలు లేక పోవడంతో ఆందోళనకు గురయ్యాడు. గేదెల విలువ దాదాపు రూ.1.20 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివారం బాధితుడు పేర్కొన్నాడు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న నాయకులు

చింతపల్లి : మండల పరిధిలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జినుకుంట్ల వెంకటయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ఆదివారం కౌండిన్య అసోసియేషన్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గణేశ్, సుధాకర్, జంగయ్య, శ్రీనివాస్, ముత్యాలు, బుచ్చయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వాసికి అంతర్జాతీయ పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న మునీర్

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి.మునీర్ పలు సామాజిక సేవలు అందిస్తున్నందుకు గాను ప్రతిష్టాత్మక అమెరికన్ కాస్ట్ కోస్ట్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తాజ్‌డెక్కన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో టీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, యూనివరిటీ నిర్వాహకులు పవన్‌కుమార్‌బూట్, వెంకట్ గజాం చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు మునీర్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

- దేవరకొండ డివిజన్‌లో 15పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 11,626మంది పట్టభద్రులు


దేవరకొండలోని పోలింగ్ కేంద్రానికి సామగ్రితో వస్తున్న ఎన్నికల సిబ్బంది

దేవరకొండ: పట్టభద్రుల ఉప ఎన్నికకు దేవరకొండ డివిజన్‌లో ఏర్పాట్లు పూర్తి చేశారు. డివిజన్ పరిధిలో మొత్తం 15పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఆదివారం నల్లగొండలోని డీఆర్‌సీ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సామగ్రితో పోలీసు బందోబస్తు నడుమ ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు గాను ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, 1ఏపీఓ, ఇద్దరు ఓపీఓలు మొత్తం 60మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించనున్నట్లు ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

డివిజన్‌లో ఇలా...:

దేవరకొండ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో మొత్తం 11,626మంది ఓటర్లు ఉండగా వీరిలో 8063మంది పురుషులు, 3,563మంది మహిళలు ఉన్నారు. వీరికి మొత్తం 15పోలింగ్ కేంద్రాలు అధికారులు సిద్ధం చేశారు. దేవరకొండ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలలో 2, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2, గుర్రంపోడు మండలం జెడ్పీహెచ్‌ఎస్‌లో 2, చింతపల్లి మోడల్ స్కూల్‌లో2, చందంపేట ఎంపీపీఎస్ లో1, గుండ్లపల్లి మోడల్ స్కూల్‌లో 1, జూనియర్ కళాశాలలో1, కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో1, నేరేడుగొమ్ము మండలం మోడల్ స్కూల్‌లో 1, పీఏపల్లి మండలం జెడ్పీహెచ్‌ఎస్‌లో 1, గుడిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 1 చొప్పున పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నిబంధనలు పాటించాలి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో దేవరకొండ డివిజన్ పరిధిలో మొత్తం 15 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశాం. మొత్తం 11,626మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు తగ్గట్లుగా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నాం. ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి.

– శ్రీరాములు, ఆర్డీఓ, దేవరకొండ

'పెద్దవూర'లో 1,338 మంది ఓటర్లు


పెద్దవూరలో పోలింగ్ స్టేషన్‌కు చేరుకున్న సిబ్బంది

పెద్దవూర: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏరాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ఎస్.సరోజ అన్నారు. మండల వ్యాప్తంగా 1,338 ఓటర్లు ఉండగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. వెయ్యి మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా ఈ సారి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేశారు. ఎన్నికల కేంద్రాన్ని తహసీల్దార్ ఎస్.సరోజ, ఏఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, ఆర్‌ఐ దండ శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ


పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

దేవరకొండ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో దేవరకొండలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆర్డీఓ శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు, విద్యుత్,సిసి కెమెరాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సందర్భంగా ఆయన పలు సూచనలిచ్చారు. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్ కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఆర్డీఓ వెంట దేవరకొండ తహసీల్దార్ సంతోష్‌కిరణ్, తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామగ్రి

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామగ్రి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 28 పోలింగ్ కేంద్రాలకు ఆదివారం చేరింది. డివిజన్ పరిధిలో మిర్యాలగూడ -13, మాడుగులపల్లి-2, దామరచర్ల -2, వేములపల్లి-1, అడవిదేవులపల్లి-1, త్రిపురారం, నిడ్మనూరు, తిరుమలగిరి (సాగర్), హాలియా, పెద్దవూర మండలాల్లో 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ స్టేషన్లల్లో 24, 320 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు హరిబాబు, డిప్యూటీ తహసీల్దారు(ఎన్నికల) కల్పన పరిశీలించారు. వారి వెంట ఆర్‌ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, సినియర్ అసిస్టెంట్ జానీషరీఫ్‌లు తదితరులున్నారు.


ఈదులగూడెంలోని పోలింగ్ కేంద్రానికి చేరిన సామగ్రి

'సాగర్' వ్యాప్తంగా 12,284 మంది ఓటర్లు

హాలియా : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 12,284 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 13 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. మాడుగులపల్లి, త్రిపురారం, నిడమనూరు, హాలియా, పెద్దవూర, గుర్రంపోడు మండల కేంద్రాల్లో రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున మొత్తం 12 కేంద్రాలు ఏర్పాటు చేయగా తిరుమలగిరి(సాగర్) మండలంలో మాత్రం ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేశారు.


హాలియాలో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు చేసుకుంటున్న సిబ్బంది

పోలింగ్ కేంద్రాలకు చేరిన సామగ్రి

త్రిపురారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలకు ఆదివారం ఎన్నికల సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఆర్‌ఐ సైదులు, ఎస్ వీర శేఖర్, ఏఎస్‌ఐ రామయ్యలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగులపల్లి : నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్సు లు, పేపర్లు, ఇతర సామగ్రితో సిబ్బంది మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మిర్యాలగూడ, నల్లగొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల పరిధిలోని 28 గ్రామాలకు చెందిన 1,437 మంది పట్టభద్రులు సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 982 మంది పురుషులు, 455 మంది మహిళలు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా


టీక్యాతండాలోని బంగారు మైసమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


వాచ్యాతండాలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. మిర్యాలగూడ మండలం టీక్యాతండాలో నిర్వహించిన శ్రీబంగారు మైసమ్మతల్లి జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాయకులు స్కైలాబ్‌నాయక్, నాగునాయక్, నందినిరవితేజ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

టీక్యాతండాలో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసమ్మ తల్లిని దర్శించకోవడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామ ప్రజలను మైసమ్మతల్లి చల్లంగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం దామరచర్ల మండలం వాచ్యాతండా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చిట్టిబాబునాయక్, మేఘ్యానాయక్, వీరకోటిరెడ్డి, లక్ష్మీతులసిరామ్, మంగ్యానాయక్, శ్రీనునాయక్, నాగునాయక్, రాములు, నవీన్, బాలునాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాన.. ఈదురుగాలుల బీభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు.. లేచిపోయిన ఇళ్ల పైకప్పులు
- పిడుగుపాటుకు మూగజీవాల మృతి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులకు బాలాజీనగర్ గ్రామానికి చెందిన మెఘావత్ చెన్నా ఇంటి పైకప్పులు ఎగిరిపోయి సామగ్రి ధ్వంసమైంది. నడింబావిగూడెం గ్రామంలోని ఓ ఇంట్లోని కొబ్బరి చెట్టుపై పిడుగుపడడంతో దగ్ధమైంది. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగింది.

పెద్దవూర: మండలంలో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. ముసలమ్మచెట్టు గ్రామానికి చెందిన కురాకుల వెంకటయ్యకు చెందిన ఇంటి రేకులు గాలికి లేచిపోయి వంద మీటర్ల దూరంలో పడిపోయాయి.


పీఏపల్లి : బాలాజీనగర్‌లో ధ్వంసమైన రేకులు

రెండు గొర్రెలు మృతి

పిడుగుపాటుకు గురై రెండు గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన ఆదివారం సాయంత్రం పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామ సమీపంలో జరిగింది. గుడిపల్లి మండలం కాసారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామంలో ఉంటూ తమ గొర్రెలను మేపుకుంటున్నారు. సాయంత్రం గ్రామ సమీపంలోని పొలాల్లోకి గొర్రెలు మేతకు వెళ్లగా.. వర్షం కురిసింది. గొర్రెలు సమీపంలో ఉన్న చెట్ల కిందకు వెళ్లాయి. ఈ క్రమంలో పిడుగుపడడంతో తాటి చెట్టుకింద ఉన్న రెండు గొర్రెలు మృతిచెందాయి.

పిడుగుపాటుకు రెండు గడ్డివాములు దగ్ధం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో పిడుగుపాటుకు రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. వీటి విలువ రూ. 40వేలు ఉంటుందని రైతు ఏడుకొండలు పేర్కొన్నాడు.

డిండి మండలంలో..

డిండి: మండలంలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలులకు మండలంలోని టి.గౌరారం స్టేజీ సమీపంలో రోడ్డు వెంట ఉన్న చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో స్తంభాలు ధ్వంసమయ్యాయి. విద్యుత్ తీగలు రోడ్డుపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


నడింబావిగూడెంలోని ఓ ఇంట్లో కొబ్బరి చెట్టుపై పిడుగుపాటుకు చెలరేగుతున్న మంటలు


పెద్దవూర: ముసలమ్మచెట్టు గ్రామంలో లేచిపోయిన రేకులు


పెద్దవూర: ముసలమ్మచెట్టు వద్ద రేకులు లేచిపోవడంతో మిగిలిన గోడలు


కొండమల్లేపలి : దగ్ధమవుతున్న గడ్డివాములు


డిండి : ఒరిగిన విద్యుత్ స్తంభాలు


డిండి : విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న పాండు రంగారెడ్డి

త్రిపురారం : మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఐదు రోజులుగా తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఆదివారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బొర్రాయిపాలెంలోని ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాండు రంగారెడ్డిని గజమాలతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మార్తి భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, ఏడవెల్లి దిలీప్‌రెడ్డి, మొండికత్తి అశోక్, జనార్దన్ రెడ్డి, బుర్రి రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి, లింగస్వామి, శివనందరెడ్డి, రమేష్ చారి, నాగార్జున రెడ్డి, కత్తి శేఖర్, వెంకటేశ్వర్లు, అంజయ్య, భీష్మ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

మాడుగులపల్లి : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాలని మేథ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పిన్నం వేణు, నాగేంద్రబాబు అన్నారు. మండలంలోని ధర్మపురం గ్రామంలో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆదివారం సర్టిఫికెట్లు అందజేసి వారు మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి సాధిస్తేనే సమాజం ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు షేక్ బిక్కన్, బ్రహ్మచారి, శిక్షకురాలు వసంత, శిక్షణార్థులు రమ్య, శ్రీలత, పద్మ, రమాదేవి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న మేథ ఫౌండేషన్ సభ్యులు

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

హాలియా : వరంగల్–నల్లగొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు.

యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సతీష్

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా తక్లమళ్ల సతీష్, మాడుగులపల్లి అధ్యక్షుడిగా కరణం రాకేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్ యాదవ్ ఆదివారం హాలియాలో కాంగ్రెస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు మోహన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మంత్రాల వెంకట్‌రెడ్డితో కలిసి వారికి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీరయ్య, అనిల్, సందీప్, వేణు పాల్గొన్నారు.


నియామకపత్రం అందుకుంటున్న రాకేష్

ప్రయాణికులకు అల్పాహారం పంపిణీ


ప్రయాణికులకు అల్పాహారం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు


ప్రయాణికులకు వాటర్ బాటిళ్లు, బిస్కెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అర్బన్: దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద ఆదివారం గూడ్స్‌రైలు పట్టాలు తప్పడంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. లయన్స్‌క్లబ్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్ వెయ్యి మందికి సరిపడా అల్పాహారం, మంచినీటి బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బీఎం.నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ: మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు 4గంటల వరకు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైలులోని మహిళలు, చిన్నారులు ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వెంటనే రైల్వేస్టేషన్‌కు చేరుకుని ప్రయాణికులకు వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సమస్యను గుర్తించి పరిష్కరించాలని ఆయన రైల్వే అధికారులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


వేములపల్లి : సమావేశమైన సల్కునూరు క్రాస్‌రోడ్డు వద్ద గల శ్రీవిద్యానికేతన్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ విద్యార్థులు


సమావేశమైన హాలియా పట్టణంలోని నలంద ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

మాడుగులపల్లి : మండలంలోని పాములపహాడ్ గ్రామానికి చెందిన ముద్దంశ్రీను ఆలయానికి పేయింటింగ్ వేస్తూ జారిపడి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం అతడి దశదిన కర్మ సందర్భంగా పదో తరగతి స్నేహితులంతా హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.23వేల ఆర్థిక సాయం అందజేశారు. శ్రీను చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈదయ్య, నాగయ్య, కిరణ్, వీరేష్, సైదులు, సమత, శ్రవణ్, స్వామి, జగదీష్, శ్రావణి, అనిత, తులసి పాల్గొన్నారు.


శ్రీను చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్నేహితులు